మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 2-09-2025 | సంపుటి : 14 | సంచిక :87 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 2-09-2025 | Volume :14 | Issue:87 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## సీఎం రేవంత్ కీలక ప్రకటన



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 01: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు.

గత ఏడాది ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో నైపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. హెచ్ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

## కవితకు కేటీఆర్ బిగ్ షాక్..





**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కవితకు బిగ్ షాక్ ఇచ్చారు. కవితకు కౌంటర్ ఇస్తూ.. బీఆర్ఎస్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ట్వీట్‌ను కేటీఆర్ రీట్వీట్ చేశారు. డైనమిక్ లీడర్ హరీష్‌రావు ఇచ్చిన మాస్టర్ క్లాస్ అంటూ.. పేర్కొన్నారు. నీటిపారుదల గురించి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలకు.. కేసీఆర్ ప్రియశిష్యుడు హరీష్ ఇచ్చిన పాఠం ఇది అంటూ.. ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. కవిత చేసిన కామెంట్స్‌పై బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో హరీష్ రావు ఆరడుగుల బుల్లెట్ అంటూ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే.. మాజీ సీఎం కేసీఆర్ కేటీఆర్, మధుసూదనాచారీ, వేముల ప్రశాంత్ రెడ్డి, జగదీష్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో సమావేశం అయ్యారు. దానితో పాటు బీఆర్ఎస్ మీడియా వాట్సాప్ గ్రూప్స్ నుంచి కవిత పీఆర్వోను బీఆర్ఎస్ తొలగించింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు వార్తలు బీఆర్ఎస్ శ్రేణుల్లో నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొత్త పార్టీకి కవిత రిజిస్ట్రేషన్ కూడా చేయించినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ మేరకు బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ కాగానే కవిత కొత్త పార్టీని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే.. రేపు కవితపై బీఆర్ఎస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుంది అన్నదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 1, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను సీబీఐకు రేవంత్‌రెడ్డి సర్కార్ అప్పగించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. ఇవాళ(సోమవారం) సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా బండి సంజయ్ ట్వీట్ చేశారు. కాళేశ్వరం అవినీతిపై సీబీఐ విచారణను బీజేపీ తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. నిజానికి తలవంచి సీబీఐకి కేసు అప్పగింతకు రేవంత్‌రెడ్డి సర్కార్ అంగీకరించిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో %ూ==% టోల్ టెండర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని తెలిపారు. అది నేటికీ ఆచరణ రూపంలోకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని బండి సంజయ్ విమర్శించారు.కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. నిజానికి తలవంచి సీబీఐకి కేసు అప్పగింతకు రేవంత్‌రెడ్డి సర్కార్ అంగీకరించిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో %ూ==% టోల్ టెండర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ప్రకటించిందని తెలిపారు. అది నేటికీ ఆచరణ రూపంలోకి ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్‌లా కొనసాగుతోందని బండి సంజయ్ విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణను రేవంత్‌రెడ్డి సర్కార్ సీబీఐకు అప్పగించడంపై బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. సీఎం



**నమస్తే హైదరాబాద్** రేవంత్‌రెడ్డి మంచి పని చేశారని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేతకాదని.. అందుకే సీబీఐకి అప్పగించారని విమర్శించారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టు తప్పుల తడక అని బీఆర్ఎస్ నేతలు అంటున్నారని చెప్పుకొచ్చారు. సీబీఐ సంపూర్ణంగా విచారణ చేస్తోందనే తమకు నమ్మకముందని ఉద్ఘాటించారు. కాళేశ్వరంపై జరిగిన అక్రమాలను సీబీఐ బయటపెడుతుందని సంపూర్ణ విశ్వాసం తమకు ఉందని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ కొత్త వాదన


**నమస్తే హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాల విషయంలో భారత్‌ను టార్గెట్‌గా చేసుకున్నారు. భారత్‌తో ఏకపక్ష సంబంధం ఉందని ఆయన అన్నారు. భారత్ మాపై అధిక సుంకాలను విధించింది, అది కూడా ఇతర దేశాల కంటే ఎక్కువ అని ట్రంప్ పేర్కొన్నారు. వారు (భారత్) మనకు భారీ మొత్తంలో వస్తువులను అమ్ముతారని, కానీ మనం వాటిని చాలా తక్కువగా అమ్ముతామని ?ట్రంప్ అన్నారు.

భారత్ తన చమురు, సైనిక ఉత్పత్తులను ఎక్కువగా రష్యా నుండి కొనుగోలు చేస్తుంది, అమెరికా నుండి చాలా తక్కువ. వారు ఇప్పుడు తమ సుంకాలను

2లో



## సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు




**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: ఇండియా కూటమి అభ్యర్థి నుంచి.. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థిగా మారిపోయానని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అన్నారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గానని తెలిపారు. తాను వెనక్కి తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకున్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు చదవాలని సూచించారు. ఈ మేరకు ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు..కొందరు తటస్థులు కూడా ఫోన్ చేసి తనకు మద్దతు పలికారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. దేశంలో ఉండే మెజారిటీ ప్రజల అభ్యర్థినని గొప్పగా ఫీల్ అవుతున్న అని

2లో

## గవర్నర్‌ను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు.

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 1, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు ఇవాళ(సోమవారం) రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతిపత్రం ఇచ్చారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క,

2లో



## హరీష్ రావును టార్గెట్ చేసింది అందుకేనా..?



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, సెప్టెంబర్ 01: మాజీ సీఎం కేసీఆర్‌పై కొందరు అగ్రనేతలు కుట్రలు చేస్తున్నారని.. వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యల చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కవిత చేసిన ఈ వ్యాఖ్యల ద్వారా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయిందని స్పష్టం చేశారు.

కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆరా? లేదా హరీశ్ రావా? అనేది తమకు అనవసరమన్నారు. వారి ప్రభుత్వ హయాంలోనే ఈ స్కాం జరిగిందనేది స్పష్టమైందని తెలిపారు. కవిత సైతం ఇప్పుడు అదే చెప్పారంటూ పీసీసీ చీఫ్ కుండ బద్దలు కొట్టారు. అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో మామ కేసీఆర్ వాటా ఎంత..? అల్లుడు హరీశ్ రావు వాటా ఎంత..? అనేది తేలాల్సి ఉందన్నారు.కేసీఆర్ కుటుంబంలో మూడు ముక్కలాట ఫైనల్‌కి చేరిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. అయినా.. కుటుంబ కలహాలను తమపై రుద్దడం ఏంటంటూ కవితపై ఈ సందర్భంగా ఆయన మండిపడ్డారు. ఏమీ తప్పు చేయలేదంటున్న బీఆర్ఎస్ నేతలు.. సీబీఐ అనగానే ఎందుకు జంకుతున్నారంటూ వారిని సూటిగా ప్రశ్నించారు. వారు తప్పు చేయక పోతే విచారణ ఎదుర్కోవాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్

2లో

# డొనాల్డ్ ట్రంప్ కొత్త వాదన

పూర్తిగా తగ్గించడానికి ముందుకొచ్చారు, కానీ ఇప్పుడు చాలా ఆలస్యం అయింది. వారు సంవత్సరాల క్రితమే అలా చేసి ఉండాలి. భారతదేశం చాలా కాలం క్రితమే సుంకాలను తగ్గించి ఉండాల్సిందని ట్రంప్ అన్నారు.

కాగా భారత్‌పై ట్రంప్ విధించిన 50 శాతం సుంకం తర్వాత, రెండు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ పుల్లని పరిస్థితి వెనుక రష్యా ఉంది. వాస్తవానికి భారతదేశం రష్యా నుండి చమురు కొనాలని అమెరికా కోరుకోవడం లేదు. ఇటీవల దీనిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. భారతదేశం రష్యా నుండి చౌకగా చమురు కొనుగోలు చేసి దాని నుండి భారీ లాభాలను ఆర్జిస్తోందని అమెరికా చెప్పింది. దీనిపై భారతదేశం తీవ్రంగా స్పందించింది. ప్రపంచ మార్కెట్ పరిస్థితుల ఆధారంగా రష్యా నుంచి తాము కొనుగోలు చేస్తున్నామని భారత్ తెలిపింది. రష్యన్ చమురును కొనుగోలు చేయడం ద్వారా, ప్రపంచ చమురు ధరలను స్థిరంగా ఉంచడంలో మేము సహాయపడ్డాము. అమెరికా మరియు యూరోపియన్ దేశాలు కూడా మా చర్యను ప్రశంసించాయి. రష్యా చమురును కొనుగోలు చేస్తూనే ఉంటామని భారతదేశం తెలిపింది.

# హరీష్ రావును టార్గెట్ చేసింది అందుకేనా..?

విసిరారు. మొదటి దఫా ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా హరీశ్ రావు తప్పు చేస్తే.. ఆయనపై అప్పటి సీఎం కేసీఆర్ బాధ్యతగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.ఆ సమయంలోనే కల్వకుంట్ల కవిత సైతం ఎందుకు మాట్లాడ లేదు..? అంటూ టీపీసీసీ చీఫ్ సందేహం వ్యక్తం చేశారు. మొదట కేటీఆర్, అనంతరం కవిత అమెరికా పర్యటనకు వెళ్లి ఒక అవగాహన కదుర్చుకొని.. అంతర్గత కలహాలతో హరీశ్‌రావును టార్గెట్ చేశారని పీసీసీ చీఫ్ పేర్కొన్నారు. కేసిఆర్ కుటుంబ కలహాలతో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన కుండబద్దలు కొట్టారు.

బిఆర్ఎస్ పార్టీ అవినీతిని బయటపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని గతంలో చెప్పిన కవిత.. ఆ దెయ్యాలు హరీశ్ రావు, సంతోష్ రావేనా..? ఇంకా ఎవరెవరు ఉన్నారో స్పష్టం చేయాలంటూ ఆమెను డిమాండ్ చేశారు. కవిత మాటలు నిజమా..? ఆదివారం అసెంబ్లీ మాట్లాడిన హరీశ్ రావు మాటలు నిజమా..? అనేది వారు స్పష్టం చేయాలంటూ పీసీసీ చీఫ్ మహేష్ డిమాండ్ చేశారు.

# సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హర్షం వ్యక్తం చేశారు. పది రోజుల్లో తాను కూడా రాజకీయాల్లో ముదిరి పోయా అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకటి రాజకీయ సహవాసం.. రెండో మీడియాతో మాట్లాడటంతో ముదిరిపోయ అని స్పష్టం చేశారు. ఈ వయసులో ఎందుకీ ముళ్ళ కిరీటం అని ప్రశ్నలు వస్తున్నాయని పేర్కొన్నారు. కానీ ఉప రాష్ట్రపతి... రాజకీయ పదవి కాదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నేతుల మొదట తనను అడిగితే.. ఇబ్బందని చెప్పానని, ఇండియా కూటమి అభ్యర్థిగా అయితే.. ఆలోచిస్తా అని చెప్పినట్లు గుర్తు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఒకరోజు వచ్చి వెంటనే ఢిల్లీ వెళ్లాలని చెప్పారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ఢిల్లీ వెళ్లే సరికి 20 మంది ఎంపీలు ఉన్నారని తెలిపారు. ఈ క్రమంలో భారత ఎన్నికల కమిషన్‌పై కూడా ఆయన విమర్శలు చేశారు. ఎన్నికల కమిషన్ విధులు నిర్వహించడంలో విఫలం అయ్యిందని ఆరోపించారు. ఎలక్షన్ ఇప్పుడు ఫ్రీ అయ్యింది.. కానీ ఫేర్ పోయిందని పేర్కొన్నారు. కులం, మతం లేని జాబితా కేవలం ఓటర్ల జాబితానే అని ఆయన ఉద్ఘాటించారు. తనకు మద్దుతు తెలిపిన అందరికి ఆయన కృతజ్ఞతలు చెబుతున్నట్లు చెప్పుకొచ్చారు.

# గవర్నర్‌ను కలిసిన మంత్రులు, ఎమ్మెల్యేలు..ఎందుకంటే

ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు. అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్.కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చుని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమిత స్థలంలో అక్రమ నిర్మాణం

- మేడిపల్లిలో ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా
- పట్టించుకోని మునిసిపల్, రెవిన్యూ అధికారులు









**మేడిపల్లి ,సెప్టెంబర్ 01 (నమస్తే హైదరాబాద్):** మేడిపల్లిలో ఆక్రమణదారుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రి అక్రమ నిర్మాణం చేపట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటున్నారు. అయినా వాటిని కాపాడాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ లోని సర్వేనెంబర్ 49/2 ప్రభుత్వ భూమిలో కబ్జా చేశారు. మేడిపల్లి నుంచి చెంగిచెర్ల వెళ్ళే ప్రధాన రహదారిపై సుమారు దాదాపు 800 చదరపు గజాల స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. అయినా ఇటు మునిసిపల్ అధికారులు కానీ, అటు రెవెన్యూ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడలేదు. తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వారు వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా షట్టర్ నిర్మించి వ్యాపారాలు కొనసాగిస్తున్న అడ్డుకోవడం లేదు. రెవెన్యూ అధికారులు కూడా తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీకి చెందిన రాజకీయ నాయకుల అండదండతో ఈ భూమిని ఆక్రమించి కబ్జాదారులు సొమ్ము చేసుకుంటున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించిన ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ సెప్టెంబర్1 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో పలు కాలనీలలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఉప్పల్ డివిజన్ ,హబ్సిగూడ డివిజన్ లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సోమ్ బాలమణి నివాసం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం,

పద్మావతి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,భారత్ నగర్,న్యూ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆకారపు అరుణ్ వెంకట్ రెడ్డి నగర్ హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్ ):** గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం లోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదానం, నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

న్యూ భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,
స్వామి వివేకానంద నగర్ కాలనీ ఫేజ్-2,
హనుమాన్ టెంపుల్, కేవల్.
రెడ్డి నగర్ కాలనీ,బ్రహ్మపురి కాలనీ,ఛత్రపతి శివాజీ యూత్,న్యూ భవాని నగర్ కాలనీ, కింగ్స్ ఫ్రెండ్స్,నాచారం,స్వామి వివేకానంద నగర్ కాలనీ,గోల్డెన్ యూత్ క్లబ్,నాగలక్ష్మి నగర్,
చిల్కనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రామంతపూర్ లో వినాయకుల నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన కృత్రిమ కొలను వినియోగించుకోవాలి

## – రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు







**ఉప్పల్ , సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ డివిజన్ లో గాంధీనగర్ క్రింది వైపు 100 ఫీట్ రోడ్స్ కు ఆనుకొని వినాయక నిమజ్జనం కోసం ఈహెచ్ఎంసి కొత్తగా కృత్రిమంగా ఏర్పాటు చేసిన కొలనును రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న జిహెచ్ఎంసి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకొని కృత్రిమ కొలనును రామంతపూర్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన 5 ఫీట్ల లోపు వినాయక మండపాలను నిమజ్జనం చేయడానికి రామంతపూర్ ప్రజలను ఉపయోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతి చారి, టి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లోని ఎస్ వి. నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కప్పర సాయి గౌడ్






**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.వి. నగర్ కాలనీ ప్రధాన రహదారి మధ్య చెట్లు ఉండడంతో కాలనీవాసులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు తమ ఎదుర్కొంటున్న సమస్యను మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు. సమస్యను పరిష్కరించిన కప్పర సాయికిరణ్ గౌడ్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# వినాయక మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్ , సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల లో భాగంగా పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వినాయక మండపాల నిర్వాహకులు, బస్తీ వాసులు అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డీలర్ లక్ష్మయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన తహసిల్దార్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నెంబర్ వన్ రేషన్ షాప్ డీలర్ సోమ లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమ వారం నాడు మరణించినారు సోమ లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల తహశీల్దార్ బి. హరి ప్రసాద్ . ఈ కార్యక్రమంలో వారి వెంట డిటి జాన్ మహ్మద్ మరియు మండల డీలర్స్ పాల్గొన్నారు.

# హబ్సిగూడ,రామాంతపూర్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** గణేష్ నవ రాత్రుల సందర్భంగా హబ్సిగూడ,రామంతాపూర్ డివిజన్లో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ లో శివ శక్తి ఫ్రెండ్స్ శ్రీనివాస్ పురం రామంతాపూర్ కా రాజా,%=జ% కాలనీ రామంతాపూర్,వేగా టీమ్ భవాని నగర్,శారద నగర్ మిట్టు గౌడ్,స్ట్రీట్ నంబర్ 8 స్నేహపూరి కాలనీ,రామాంతపూర్ శ్రీరామణపురం, రాగవేందర్,సంతోష్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,గాంధీ నగర్,
సత్య నగర్ రామంతాపూర్ బాగాయత్,
ఇందిరా నగర్ పూస సత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా గణనాధుని దర్శించుకొని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...
విఘ్నాలను తొలగించే ఆ విగ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లపు శ్రీకాంత్ యాదవ్,నామ్ రాజీ రెడ్డి,సందీప్,సతీష్ గౌడ్,ధర్మ నాయక్,జంగయ్య,ముత్యాల్లా బాబు,భాస్కర్,షాగా శ్రీధర్,బుల్లెట్ అశోక్,సచిన్,వాసు నాయక్,నాగ మల్లయ్య,కె. స్వామి,జి స్వామి,కిరణ్,కశ్మల్లా శంకర్,బాలాజీ, రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష ఉండ్రాళ్ళ ప్రసాదం తో గణనాధునికి పూజలు



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆరవ రోజు సందర్భంగా మహిళా భక్తులతో లక్ష ఉండ్రాళ్ల ప్రసాదం నైవేద్యంగా పెట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్ గజ్జి ఉపేందర్ తిప్పిరి శెట్టి లక్ష్మణ్ గబ్బెట సంపత్ కుమార్ బుక్క శ్రీనివాస్ మూల వెంకటరెడ్డి జైన్ వీరప్రసాద్ దిడిగం శ్రీధర్ మరియు మహిళా భక్తులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ నిమజ్జన కొలను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్లోని కేసీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన నిమజ్జన కొలను (బేబీ పాండ్) రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన కొలను లో గణేష్ నిమజ్జనాలను చేయాలని సూచించారు. మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉలుగొండ నారాయణ దాస్, వేముల తిరుపతయ్య, కందగట్ల దయానంద రెడ్డి, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలి



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు వీరంతా కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారు అగ్రికల్చర్ అధికారులు సరైన సమయానికి యూరియా ఎక్సెంట్ వెయ్యక రైతులకు యూరియా కొరత ఏర్పడింది రైతులు యూరియా కోసం గంటల తరబడి ఎండను సైతం లెక్కచేయకుండా ఆకలైన దూపైన క్యూలో నిలబడి ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఈ ప్రభుత్వంలో ఎందుకు ఏర్పడిందని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు పెట్లేయర్ యజమాన్యం రైతులు కొనే యూరియా బస్తా కి అదనంగా గుల్కల ప్యాకెట్ పొడర్ను అంటగట్టి రైతులపై భారం మోపుతా ఉన్నారు అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు రైతులకు ఇబ్బంది కాకుండా యూరియా ఇవ్వాలని అధికారులకు చెప్పుతుంటే ఇక్కడ పెట్ లేజర్సా యజమాన్యం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులను ఇబ్బంది పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు రైతులకు యూరియా కొరత లేకుండా వివిధ మండలాలలోఅదనంగా గులకల ప్యాకెట్ ఇవ్వకుండా యూరియా ఇస్తుంటే తిరుమలగిరిలో మాత్రం యూరియా కొరత చాలా ఉన్నది దీనికంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యం సవల్ల రైతులు గగ్గోలు పెడతా ఉన్నారు ఒకపక్క వర్షాలు కురిసి పత్తి చేనులు నష్టపోయి శ్రీరామ్ సాగర్ నీళ్లు వదలక కొన్ని వందల ఎకరాలు భూమి వీడు భూములుగా మారి పోసిన నార్లు ముదిరిపోయి వేసిన పత్తి షేర్లు నీట మునిగి అనేక విధాల రైతు నష్టపోతున్న ఇక్కడ అధికార పార్టీ ప్రజా ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నీవెత్తినట్టైనా లేరు తక్షణమే రైతుల సమస్యను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం మనీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య పత్రిక ద్వారా ప్రకటన చేశారు.

## ఏ ఐ జీ హాస్పిటల్స్ లో అరిటాకుల రమేష్ బాబుని పరామర్శించిన జనసేన పార్టీ నాయకులు ప్రేమ కుమార్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ప్రేమ కుమార్ ఏ ఐ జీ హాస్పిటల్స్ లో అడ్మిట్ అయిన కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మరియు బీజేపీ సీనియర్ నాయకులు అరిటాకుల రమేష్ బాబుని పరామర్శించారు. అరిటాకుల రమేష్ బాబుకి గుండెకి స్టంట్ వేయడం జరిగింది, ప్రస్తుతం ఆరోగ్యం కుదుటపడుతోందని వైద్యులు తెలిపారు.

ఈ సందర్భంలో ప్రేమ కుమార్ అతని ఆరోగ్యం గురించి వైద్యుల నుండి సమాచారం తీసుకొని, రమేష్ బాబు కి త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షించారు, మరియు కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన నాయకులు కలిగినీడి ప్రసాద్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు పాల్గొన్నారు.

## హిందు సేన యూత్ అసోసియేషన్ గణనాధుని దర్శించుకున్న బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి

**కూకట్పల్లి నమస్తే (హైదరాబాద్):** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ముస్కీపేట్ లో హిందు సేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ముఖ్య అతిథిగా హిందు సేన యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి. రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగింది. అలాగే తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందు సేన యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, అమీర్, జగదీష్, సాయి, సతీష్ , కమిటీ సభ్యులు కలిసి శాలవతో సత్కరించి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో అనిల్ సుదర్శన్, జగన్, కిరణ్, కాలనీ వాసులు, కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది.



# తిరుమలగిరి పెద్ద చెరువును పరిశీలించిన అధికారులు

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** శ్రీ వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో గల పెద్ద చెరువును పరిశీలించిన , నాగారం సి ఐ , నాగేశ్వరరావు మండల తహసిల్దార్ హరిప్రసాద్ తిరుమలగిరి ఎస్ ఐ వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

తిరుమలగిరి మండల మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేష్ నిమజ్జనాన్ని తిరుమలగిరి మండల కేంద్రంలో గల పెద్ద చెరువులో మాత్రమే నిర్వహించవలసిందిగా వారు కోరారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎర్రకుంట, వేరే కుంటల్లో గాని, వాగుల్లో గానీ, మరే ఇతర చెరువుల్లో గాని నిమజ్జనం చేయరాదని వారు ఆదేశించారు.

ఎలాంటి అపశృతులకు తావివ్వకుండా నిమజ్జనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలను చెరువుల వద్దకు రాకుండా చూసుకోవాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారికి, రెవెన్యూ శాఖ వారికి, మున్సిపల్ శాఖ వారికి మరియు విద్యుత్ శాఖ వారికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.



# భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమం

## – ముఖ్య అతిథులను సన్మానించిన ఉత్సవ సమితి ఉప్పల్ కో- కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్





**ఉప్పల్, సెప్టెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన తల్లి తండ్రుల పాద పూజ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రావినూతల శశిదర్ ,మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ బుచ్చిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు .ఈ సందర్భంగా శశిదర్ మాట్లాడుతూ మొక్కయి వంగనిది మానై వంగునా అన్నట్లు బాల్యం, విద్యార్థి దశ నుండే సనాతన ధర్మం తల్లితండ్రులు, గురువులు పట్ల భక్తి కలిగించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్ ,నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి, కో కన్వీనర్ లు, డివిజన్ కన్వీనర్,కో-కన్వీనర్ లు పాల్గొన్నారు.

# గ్రామాల పర్యటన కార్యక్రమానికి బహుజన్ సమాజ్ పార్టీ శ్రీకారం



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల అధ్యక్షుడు బహుజన సమాజ్ పార్టీ ఎడవెల్లి రాము అధ్యక్షత వహించగా ఇట్టిగ్రామాల పర్యటన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్ అతిథిగా ముఖ్యఅతిగా పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి మబ్బు ఉదయ్ పాల్గొని మాట్లాడుతూ, దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలను మహనీయుల ఆశయాలను వివరిస్తూ నేడు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్,పార్టీలు 90%ఉన్న బహుజన వర్గాలను ఓటు బ్యాంకులుగానే వాడుకుంటు సవితి ప్రేమను చూపిస్తున్నారని ప్రజలకు తెలియజేస్తూ బహుజన వర్గాల పై నేటి రాజకీయ పార్టీలకు చిత్త శుద్ధి ఉంటే 90% ఉన్న మా వర్గాలకు మీరు రిజర్వేషన్ల పేరిట కాలయాపన దేనికి మా జనాభా ఎంతో మా వాట అంతే అని దుయ్యబట్టారు అనంతరం పాలకుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు చింత గణేష్ మాట్లాడుతూ, బహుజనులు పథకాలకు బానిసలు కాదు ప్రభుత్వాల నిర్మాతలు అని హెచ్చరించారు రాజకీయ క్రీడలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు బలికావోదు మన బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పేద ప్రజలకు బహుజన వర్గాల అభ్యున్నతికి తోడ్పడుతుంది అని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో, సీనియర్ నాయకులు రాపాక శ్రీశైలం గారు మహాజనగళం సురేష్, గ్రామస్థులు తదితరులు, పాల్గొన్నారు.

# 15,100 రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్న దంతూరి అశోక్ గౌడ్







**మేడిపల్లి , సెప్టెంబర్ 01 (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు ఎస్ రావుల సిగ్నేచర్ అపార్ట్మెంట్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కొలువుదీరిన గణనాధుడు అయిదు రోజుల పాటు విశేష పూజలందుకున్నాడు చివరి రోజు లడ్డు వేలం పాట నిర్వహించారు ఈ వేలం పాట లో దంతూరి అశోక్ గౌడ్ 15,100(పదిహేను వేల ఒక వంద)రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు వారికి అపార్ట్ మెంట్ అధ్యక్ష కార్యదర్శులు మరియు అపార్ట్మెంట్ వాసులు శాలువాతో సన్మానించి లడ్డు అందించారు. వారి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుడు ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు కల్పించాలని కోరారు.

# రాబోయే 24 గంటల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

అమరావతి, సెప్టెంబర్ 1: ఈశాన్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటున సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. మరోవైపు ఉత్తర ఒడిశా తీర ప్రాంతం, వాయువ్య బంగాళాఖాతంలో సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల విస్తరించి ఉంది. దీని ప్రభావంతో బంగాళాఖాతంలో రాబోయే 24 గంటల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీంతో వచ్చే రెండు రోజులు తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. తీరం వెంబడి 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ఏపీలో రేపు, ఎల్లుండి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్ళారాదని, లోతట్టు

5లో

## మల్లయ్య నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు..




**మేడిపల్లి ,సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మల్లయ్య నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మాజీ వార్డ్ సభ్యులు తోటకూర రవీందర్ పాల్గొని చిన్నారుల భరత నాట్య ప్రదర్శనను తిలకించి,అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని.ప్రారంభించారు.చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## కంభం చెరువుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు



**నమస్తే హైదరాబాద్ :** కంభం మండలంలోని కంభం చెరువుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రకాశం ప్రాంతంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు అంతా గొలుసు కట్టు చెరువులు వరద నీరుతో నిండుతూ ఆ నీరంతా కంభం చెరువుకు వచ్చి చేరుతుంది. దీంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చెరువు ఆయకట్టుపై ఆధారపడి జీవిస్తున్న రైతులందరూ ఈసారి పంటలు సాగు చేసేందుకు నీరు పుష్కలంగా ఉందని అధికారులు అన్నారు....

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న 23 బూత్ కన్వీనర్ బోయ ఈశ్వరయ్య.!!



**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బోయ ఈశ్వరయ్య 23 బూతు కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సచివాలయం ఉద్యోగస్తులు బోయ ఈశ్వరయ్య ప్రతి ఇంటికి తిరుగుతూ పెన్షన్ అందజేసినట్లు తెలియజేశారు.

## పేదలకు భరోసా ఎన్టీఆర్ పెన్షన్ అర్తిమల్ల



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు పెదకూరపాడు మండల పార్టీ మాజీ అధ్యక్షులు, మరియు జిల్లా పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ పెదకూరపాడు గ్రామంలోని 161బూత్ లోని పెన్షన్ లబ్ధిదారులకు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు మరియు అధికారులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు ఒకే చోట ఉన్న గృహాల సముదాయంలో వృద్ధాప్య పెన్షన్లను రామినేని సూరిబాబు, రామినేని సూర్యప్రకాశరావు, కాల్వ అప్పారావు, రావిపాటి కుమారి, రావిపాటి నాగలక్ష్మి, వికలాంగ పెన్షన్ తీసుకుంటున్న రామినేని వీరాంజనేయులు తదితరులకు అందజేశారు ఈ సందర్భంగా ఆర్తి మల్ల రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది అన్నారు గత వైసిపి ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు పెన్షన్లు పెద్ద మొత్తంలో కూటమి ప్రభుత్వం అందిస్తుంటే ఓర్వలేక ప్రభుత్వంపై వైసీపీ బురద మారిన రాజకీయాలు చేస్తుందని చెప్పారు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# యువకుడు మిస్సింగ్



**ఘట్కేసర్ సెప్టెంబర్ 1( నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉంటున్న ఐశ్వర్య తన భర్త గాజువాక హరీష్ (32) సన్నాఫ్ రాజపాక వెంకటస్వామి, 30 ఆగస్టు నాడు సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు బయటి వెళ్లి వస్తానని వెళ్లి ఇంటికి రాత్రి అయిన రాకపోవడంతో, 31 తారీకు వెతికి, ఎటువంటి సమాచారం అందకపోవడంతో, సెప్టెంబర్ 1 తారీఖున ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కంప్లైంట్ నమోదు చేయబడింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## చందానగర్ డివిజన్ అభివృద్ధికి కృషి : పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ పరిధిలోని భవానిపురం వికర్ సెక్షన్ కాలనీ వాసులు సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ డివిజన్ లో త్వరలో భవానిపురం వీకర్ సెక్షన్ కాలనీలో త్వరలో పర్యటిస్తానని,త్వరలోనే రోడ్డు పనులను ప్రారంభిస్తామని, కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను ,యుజిడి పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డివిజన్ లోని ప్రతి కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావుకు తెలుగు తేజం పురస్కారం

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి రచయితల సంఘం అధ్యక్షుడు, ఎస్ వీ ఫౌండేషన్ చైర్మన్ , కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ నారాయణరావు ను తెలుగు తేజం అవార్డు వరించింది. శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో వ్యవహారిక భాషా తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని నరసారావు పేట లోని భువనచంద్ర టౌన్ ఆడిటోరియంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవ సంబరాలలో భాగంగా ప్రముఖ కవి, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి నారాయణరావుకు తెలుగు తేజం పురస్కారాన్ని అందించారు.. తెలుగు భాష, సంస్కృతి, తెలుగు సాహిత్యం,కళల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వివిధ సాహితీ సంస్థల ప్రతినిధులకు,కవులకు, సాహితీ వేత్తలకు ఈ అవార్డులను అందించారు. శ్రీ శ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, నరసరావుపేట పేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, పింగళి వెంకయ్య మనవడు జీవీఎస్ నరసింహులు,,శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఆధ్వర్యంలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు ముని మనుమడు కావూరి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఎస్ వీ ఫౌండేషన్,తెలుగు వెలుగు సాహిత్య వేదిక ద్వారా పలు సాహిత్య, సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో శ్రీ శ్రీ కళా వేదిక వారు తెలుగు తేజం పురస్కారం అందించడం సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ చమత్కార కవి కేవిల్ కామేశ్వరరావు,కవులు మండికారి బాలాజీ, భోగెల ఉమాకవి, డబ్బీరు గోవిందరావు,బాలచందర్ సాదే,గుర్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



---

ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిందిఈ క్రమంలో విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక ఈ రోజు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఇప్పటికే ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు వాతావరణ శాఖ వెల్లడించారు. చెట్ల కింద శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలోనూ రాగల 4 రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

## మరుగున పడుతున్న జానపద కళల్ని సమాజానికి తెలియపరచాలి పాతబస్తీ యూత్ అసోసియేషన్




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** పాతబస్తీ యూత్ అసోసియేషన్ తిరుమలగిరి, ఆధ్వర్యంలో మరుగున పడుతున్న జానపద కళలను వెలికి తీసి ప్రస్తుత సమాజానికి తెలియపర్చాలన్న ఆసక్తి తో ఈ రోజు (శుక్రవారం)నుండి సోమవారం వరకు సాయంత్రం 8:30 గంటలకు శ్రీ బ్రహ్మం గారి బుర్ర కథ ను మా బస్తీ గణేష్ దగ్గెర చెప్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాతబస్తీ యూత్ అసోసియేషన్ తిరుమలగిరి అధ్యక్షులు పులిమామిడి నరేష్, ప్రధాన కార్యదర్శి స్వాతి సోమేశ్వర్, ఉపాధ్యక్షులు కాసాని శ్యామ్, కోశాధికారి ఎంగోజు మహేందర్, సహాయ కార్యదర్శి బొమ్మిడి శివ నాగరాజు, కార్యనిర్వాహక సభ్యులు గూడూరు విజయ్, సిరిగిరి సోమరాజు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం అమలు చేసింది

## యెల్సోజు చామంతి నరేష్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్):** అసెంబ్లీ రిజర్వేషన్లు కాప్ చేస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కేలా ఈరోజు అసెంబ్లీలో బిల్లు తీర్మానం పొందినందుకు హర్షం వ్యక్తం చేసిన తిరుమలగిరి కమిటీ చైర్ పర్సన్ యెల్సోజు చామంతి నరేష్ రాహుల్ గాంధీ బిసి డిక్టరేషన్ లో ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మంత్రి మండలికి శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కార్మికులకు ఆర్థిక సహాయం..

**కాజీపేట్ సెప్టెంబర్ 1 నమస్తే హైదరాబాద్** కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో సోమవారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది, సమావేశంలో ఇటీవల సంఘం సభ్యులు భాష బోయిన కుమారస్వామి, జన్ను కుమారస్వామి పనులు చేస్తూ ప్రమాదవశాత్తు గాయాలు కాగా వారికి సంఘం ఆధ్వర్యంలో ఆసుపత్రి ఖర్చుల కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ సందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీత బాస్కె దశరథం పాల్గొని మాట్లాడుతూ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ అన్ని, లేబర్ కానీ కార్మికులు లబ్ధి పొందుతున్నారు, అసలైన కార్మికుడికి ప్రభుత్వ ఫలాలు అందడం లేదు, ఇట్టి విషయంలో ప్రభుత్వము మీ సేవలనుండి లేబర్ కార్డు పథకాన్ని తీసివేసి మరల ఏ ఎల్ వో లకే అప్పజెప్పాలని, నిజమైన కార్మికులకు లబ్ధి చేకూరుతుందని, కార్మికులకు 50 సంవత్సరాలు దాటిన వారికి ప్రభుత్వం పింఛన్ సౌకర్యము కల్పించాలని, ఈఎస్ఐ సౌకర్యము, ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొనుటకు గ్రామాలలో ఉన్న భవన నిర్మాణ రంగాల కార్మికులకే ఇవ్వాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులకు ఇవ్వకుదన్నారు, కార్మికులకు అన్యాయం జరుగుతే స్థానిక సంస్థల ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికులు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయరని తెలియజేస్తున్నామన్నారు, ఇప్పటికైనా గ్రామాల్లో ఉన్న కార్మికులకు ఉపాధి కల్పించాలని, కల్పించని ఎడల కార్మికులు కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్తారన్నారు, ఈ కార్యక్రమంలో మారబోయిన రాములు, బస్కె భద్రయ్య, నార్లగిరి సుధాకర్, నాయని బాలరాజు, రామకృష్ణ, బస్కె నాగరాజు, పి కుమారస్వామి, సింగారపు రమేష్, రాజు కార్మికులు పాల్గొన్నారు..



# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ



**తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్):** తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలో 2 వ వార్డ్ లో పాత బస్టాండ్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం దగ్గర ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తిరుమలగిరి మాజీ ఎం పి పైకొమ్మినేని సతీష్ కుమార్ మరియు మూల వెంకట్ రెడ్డి,త్రిశూల్, కేతిరెడ్డి సతీష్ రెడ్డి , యాదగిరి , పందిరి శ్రీను, ప్రవీణ్ రెడ్డి, గోపాసి రమేష్, పాల బిందెల, మహేష్, తోట శ్రీనివాస్. కొత్తగట్టు. బుచ్చిబాబు. సన్నాయిల ఈశ్వర్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పూజా కార్యక్రమం లో పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.


# కనకం నాగరాజు చౌదరిగూడ శక్తి కేంద్రం ఇంచార్జి గా నియామకం





**పోచారం సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘాట్ కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో చౌదరిగూడ శక్తి కేంద్రం ఇంచార్జిగా నియమించినందుకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మండల అధ్యక్షులు బస్వ రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి గోబిరి మన్యం అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, మీరు నాపై ఉంచుకున్న నమ్మకాన్ని తూచా తప్పకుండా అందర్నీ కలుపుకొని, చౌదరిగుడాలోనీ బూతులలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అని అన్నారు.

# డిజె సౌండ్ బాక్స్ లు డొనేట్ చేసిన యుగంధర్ రెడ్డి




**పోచారం సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ కు సౌండ్ బాక్సులు డొనేట్ చేసిన పోచారం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి. యుగంధర్ మాట్లాడుతూ వివేకానంద యూత్ అసోసియేషన్ అభివృద్ధికి, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు హనుమంత రాజు శ్యామ్ రాజు నవీన్ నరసింహ సురేష్ ఉపేందర్ కౌశిక్ పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన్న ప్రక్రియను పరిశీలించిన ఏసీపి చక్రపాణి



**ఘట్కేసర్ సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్ పరిధిలోని ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువు దగ్గర వినాయక నిమజ్జనాన్ని పరిశీలించిన ఏసిపి చక్రపాణి, సిఐ రాజు వర్మ, డి ఐ శ్రీనివాస్. వారు మాట్లాడుతూ చెరువు దగ్గర ఉన్న శానిటైజర్ సిబ్బందికి, పోలీస్ సిబ్బందికి, ట్రైన్ ఆపరేటర్లతో చర్చించి ప్రజా ప్రజలకు ఎలాంటి హాని కలవకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు చెరువు కట్టను పరిశుభ్రంగా ఉంచాలని చూసుకోవాలని అన్నారు.

# విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం





**ఘట్కేసర్ సెప్టెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బుగ్గనగర్ కాలనీలో మాజీ వార్డ్ మెంబర్ ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ వద్ద అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుదర్శన్, కొండల్, మహేష్, శ్రీనివాస్, విగ్నేశ్వర యూత్ సభ్యుల సహకారంతో అన్న వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ప్రజలు, బుగ్గనగర్ కాలనీవాసులు విచ్చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ విజయం

### మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న

### సీఎం,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పార్టీ శ్రేణులు






**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )** పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు వడపల్లి రవి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం కాంగ్రెస్ పార్టీ విజయమని తెలిపిన మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న. రిజర్వేషన్ ఫలాలను బీసీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై హర్ష వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ బీసీ నేతల పక్షన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం చరిత్రత్మక నిర్ణయమని మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింప చేశారన్నారు. బిసి రిజర్వేషన్ పై బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బిల్లు ఆమోదం పొందేందుకు కృషి చేసిన బీసీలపై చిత్తశుద్ధి ని నిర్మించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,గ్రామశాఖఅధ్యక్షులు,యూత్ అధ్యక్షులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గనుపాక ప్రదీప్, లోడంగి అశోక్ , కాంగ్రెస్ పార్టీ వీరాభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి నేతగా ప్రజల హృదయాల్లో చంద్రన్నది సుస్థిరస్థానం కొమ్మాలపాటి శ్రీధం

### టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో సంబరాలు





**నమస్తే హైదరాబాద్)** వినూత్నమైన ఆలోచనలతో విజనరీ నాయకుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తో పాటు నవ్యాంధ్రప్రదేశ్ ను ప్రగతి పథంలో నడిపించి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపిన నేతగా నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, పెదకూరపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నిన్నటికీ 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నరసరావుపేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరావు, తెలుగుదేశం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావుతో కలిసి కొమ్మలపాటి కేక్ కట్ చేశారు. కార్యకర్తలకు కేక్ తినిపించారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి మాట్లాడుతూ... ఢిల్లీ స్థాయిలోని అరకొర ప్రభుత్వ రంగ సంస్థలతో అభివృద్ధి చేయడం సాధ్యపడదన్న ఆలోచనతోనే అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలు, సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకొచ్చి సైబరాబాద్ వంటి నగరాన్ని సృష్టించారన్నారు. జాతీయ రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు మరెన్నో అభివృద్ధి సంస్థలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడి కార్యదక్షతకు నిదర్శనమన్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్ లో రాజధాని అమరావతి, పోలవరం పట్టిసీమ ప్రాజెక్టులు, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా పచ్చదనంతో నింపేందుకు ప్రణాళిక, కార్యచరణలతో చంద్రబాబు నాయుడు ముందుకెళుతున్నారని చెప్పారు. డ్వాక్రా స్వయంసహాయక సంఘాలు, దీపం, ఉచిత గ్యాస్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం తదితర పథకాలతో మహిళల స్వయం అభివృద్ధి, వారికి సమాన హక్కులు కల్పించడంలో చంద్రబాబు నాయుడి పాత్ర ఎనలేనిదన్నారు. 2029లో పులివెందుల నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి విజయంతో పాటు తిరిగి మరొకసారి రాష్ట్రంలో చంద్రన్న అధికారం చేపడతారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతిపథంతో దేశంలోనే నెంబర్ ఒన్ స్థానంలో నిలుపుతారన్నారుతెలుగుదేశం పార్టీ వైద్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ 14 నెలల సమయంలో ఇచ్చిన హామీలను భాగంగా అన్ని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, సీనియర్ నేతలు షేక్ రఫీ, మన్నాఫ్ షరీఫ్, గొట్టిపాటి పెద్ద జనార్ధన బాబు, తిరుమలకొండ నరసింహరావు, జగ్గంపూడి వీరయ్య చౌదరి, పొనుగోటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల జాతరలో సౌమిత్

**నమస్తే హైదరాబాద్)** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెదకూరపాడు మండలంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి ఈ సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో అధికారులతో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్లను అందజేశారు సౌమిత్ మాట్లాడుతూ ప్రతి నెల ఒకటో తేదీ వస్తే రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఒక జాతరను తలపిస్తుందని అన్నారు అధికారం చేపట్టిన 14 నెలలోనే ఇచ్చిన మాట తప్పకుండా ఎంతో మంది పేదలకు కూటమి ప్రభుత్వం ప్రతినెల పెన్షన్లు అందజేస్తూ ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుందన్నారు పెన్షన్లపై తప్పుడు రాజకీయాలు వైసిపి చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ను కలిసిన కోవూరు నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ని క కోవూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు గ్రామస్తులు మంగళవారం కలిశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మహిళలకు కేటాయించారు. ఎస్సీ సామాజిక వర్గంనకు కేటాయించినందుకు ధన్యవాదాలను తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ కి ఎస్సీ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని, తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావంతో పని చేస్తూ ఉ ంటున్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం పనిచేస్తున్న కోవూరు గ్రామానికి చెందిన పల్నాటి సుధారాణి భర్త హనుమంతరావు కు మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి అవకాశం కల్పించవలసిందిగా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు అర్జీ ఇచ్చిన కోవూరు గ్రామ టిడిపి నాయకులు నాదెండ్ల రమణయ్య, పల్నాటి హనుమంతరావు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికిగణనాదుని ఆశీస్సులు ఉండాలి.. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పట్టణం మానస సెంటర్ లోని కలుగోళ శాంభవి అమ్మవారి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన మహాగణపతిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. మహా గణపతి వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ప్రత్యేక హారతి కార్యక్రమం తిలకించారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

## గణేష్ నవరాత్రుల ఉత్సవాలో భాగంగా లడ్డు వేలం 25116/-రూపాయల కు దక్కించుకున్న..... కలిమి చెర్ల గోపాల్...



**నమస్తే హైదరాబాద్ :** సోమవారం కల్వకుర్తి పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుని లడ్డు వేలంపాట వేశారు ఈ సందర్భంగా వేలంపాటలో పలువురు పాల్గొన్నారు .జై వాసవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో జరిగిన గణేష్ నవరాత్రి లడ్డూ వేలం లో 1.మొదటి లడ్డు దక్కించుకున్న వారు కలిమిచెర్ల గోపాల్ 25116/- 2. రెండవ లడ్డూ దక్కించుకున్న వారు గంధం కిరణ్ ప్రసాద్ 25116/- 3.వినాయకుడి కండువా దక్కించుకున్న వారు బాదం రఘు 11,116/- 4. వినాయకుడి శాలువ దక్కించుకున్న వారు మాచిపెద్ది వజ్రలింగం 11,116/-

ఘనంగా గణపయ్య నిమజ్జనం, లడ్డు కండువాలు వేలం పాటలు....

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం లో సోమవారం ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద ఉన్న లడ్డు, కండువాలు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల, పట్టణ అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్ సంఘం సభ్యులు ఆద్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పోటీ పడి వేలం పాటలో లడ్డు కండువాలు దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల, భక్తులు పాల్గొన్నారు సభ్యులు

## నేడు వైఎస్ఆర్ 16 వ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి నివాళి కార్యక్రమాలను మండలం లో వాడవాడలా ఘనంగా నిర్వహించి మహానేతకు ఘనంగా నివాళులర్పించి సేవా కార్యక్రమాలు చేపట్టాలని వైయస్ఆర్సీపీ శ్రేణులకు పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో తెలిపారు.

## 73 మంది బాధితులకు 43.07 లక్షల సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :** టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెక్కులను మంగళవారం అందజేశారు.

పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిజమైన సంజీవనిగా ఉపయోగపడుతుందని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 73 మంది లబ్ధిదారులకు 43.07 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఎల్ ఓ సి బాధిత కుటుంబానికి రూ. 3.00 లక్షలను అందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టతరంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదల ఆరోగ్య విషయంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు.ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని రోగాలకు కూడా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు అందిస్తున్నామని వివరించారు.గత వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేదలకు ఏలాంటి వైద్య సహాయ ఖర్చులకు నిధులు విడుదల చేయకుండా చేయకుండా పేద ప్రజల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విమర్శించారు.లబ్ధిదారుల వివరాలుగుడ్లూరు మండలం: 19 మంది %- ?%11.38 లక్షలు

కందుకూరు రూరల్: 10 మంది %- ?%3.57 లక్షలుకందుకూరు అర్బన్: 21 మంది %- ?%11.57 లక్షలులింగసముద్రం మండలం: 9 మంది %- ?%5.20 లక్షలుఉలవపాడు మండలం: 5 మంది %- ?%4.31 లక్షలుఉలవపాడు మండలం (ఇతరులు): 9 మంది %- ?%7.09 లక్షలుమొత్తం: 73 మంది %- ?%43.07 లక్షలను ఆయన లబ్బిదారులకు అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , మరియు



స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులకు హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల అధ్యక్షుడు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## కే సి గుప్తా జయంతి సందర్భంగా నోట్ పుస్తకాలు పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో

సోమవారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు కె.సి.గుప్తా జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని బలిజ పాలెంలోని ప్రాథమిక పాఠశాలలో కే సి గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.తదనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకములు,పలకలు, పెన్నులు,పెన్సిల్లు,బిస్కెట్లు మరియు అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కె.సి. గుప్తా గొప్పతనాన్ని, వాసవి క్లబ్స్ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను వివరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధం శెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, సెక్రెటరీ పేరూరి లలిత, జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఐ.పి.సి. గుర్రం మంజుల కుమారి,ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు, ఆర్.ఎస్. ఇన్నమూరి శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, గుర్రం అల్లూరయ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**నమస్తే హైదరాబాద్ :** .ఒంగోలులో ప్రకాశం జిల్లా ఏ. పి. ఎస్. ఆర్. టి. సి. డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ జి. సత్యనారాయణ ,ని కలిసి ప్రకాశం జిల్లాలో ఏ. పీ. ఎస్. ఆర్. టి. సి. బస్సులలో దివ్యాంగులకు కేటాయించిన సీట్లు సాధారణ ప్రయాణికులు కూర్చొని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నా రని చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా.

వివరాలలోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి ఏ.పీ.ఎస్. ఆర్. టి.సీ. బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేకమైన సీట్లు కేటాయించింది కానీ ప్రచార ఆర్భాటమే తప్ప ఆ సీట్లలో సాధారణ ప్రయాణికులు కూర్చొని దర్జాగా ప్రయాణం చేస్తూ అడిగిన దివ్యాంగులను అవహేళన చేస్తున్నారు విచారించి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాలి. బస్సులలో సీట్లు కేటాయించిన కూర్చొని ఇవ్వకుండా చేస్తున్న వారి మీద డ్రైవర్ మరియు కండక్టర్ గార్లకు చెప్పిన వారు కూడా నిర్లక్ష్య పూరితంగా ఎక్కడో చోట సర్దుకొని కూర్చోండి మీకు ఎన్ని సార్లు చెప్పమంటారు వారు కూర్చున్నారు కదా..! మీరు ఇప్పుడు ఎక్కి కూర్చుంటాను అంటే ఎలా..? ఖాళీగా ఉన్న బస్సులలో ఎక్కి ప్రయాణించండి అని దివ్యాంగుల, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు దివ్యాంగుల హక్కుల చట్ట ప్రకారం దీనిపై ఉ న్నతాధికారులకు కూడా చర్యలు తీసుకోమని ఫిర్యాదు చేస్తాము. ఎందుకంటే ఇప్పటికే తమ కార్యాలయంలో పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన తమరు పట్టించుకోకపోవడంతో డ్రైవర్, కండక్టర్ లెక్కలేని తరంతో మాట్లాడుతున్నారు కనుక ఇప్పటికైనా తమరు దివ్యాంగుల పట్ల ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను పాటించి వారికి కేటాయించిన సీట్లలో సాధారణ ప్రయాణికులు ఉంటే వారిని లేపి దివ్యాంగులకు సీట్లు కేటాయించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రకాశం జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లకు ఉత్తర్వులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది..



## డెక్కన్ సిమెంట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన మజీద్ కమిటీ సభ్యులు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం డెక్కన్ సిమెంట్స్ (భవానిపురం) యాజమాన్యం వారు మండలంలోని బోత్తలపాలెం గ్రామానికి చెందిన ముస్లిం మజీద్ కమిటీ వారికి బాడీ ఫ్రీజర్ బాక్స్ ను సోమవారం రోజున సిజిఎం నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా కమిటీ వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మజీద్ కమిటీ వారు డెక్కన్ సిమెంట్స్ యాజమాన్యానికి మరియు సిజిఎం నాగమల్లేశ్వరరావు గారికి కృతజ్ఞతలు తెలపటం జరిగింది, ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ ఎల్ బాబురావు, మిగతా అధికారులు, మజీద్ కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్ ,షేక్ ఇమామ్, షేక్ సైదులు, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు

## బైరెడ్డి వారి నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




**నమస్తే హైదరాబాద్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కుమారుడు జస్వంత్ రెడ్డి కుమార్తెకు సోమవారం పామూరు లోని శివాలయంలో ప్రధాన అర్చకులలు ఆద్య అను నామకరణం చేశారు. ఈ నామకరణం మహోత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని చిన్నారి ఆద్యను దీవించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం



సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు దంపతులు, కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, కొండా నరసింహులు, బండ్ల నారాయణ, పాయల తిరుపతయ్య, తడిక మళ్ల సుబ్బారావు,ఓగూరి ఏడుకొండలు,టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ గౌస్ బాషా, హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి, హాజీ గౌస్, బైరెడ్డి రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మణి భూషణ్ రెడ్డి, మడతల వెంకట్ రెడ్డి, రెక్కల రమణారెడ్డి, దేవి రెడ్డి బాలు మహేంద్ర రెడ్డి, బైరెడ్డి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని ఆద్య ను ఆశీర్వదించారు.


# సినిమా



## వెంకటేష్ కుటుంబంలో విషాదం.. మాకు ఎంతో ప్రేమని నువ్వు పంచావు

విక్టరీ వెంకటేష్ విభిన్నమైన కథలు ఎంచుకుంటూ సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. కుర్ర హీరోలకు పోటీగా సినిమాలు చేసి ఆకట్టుకుంటున్నారు. టాలీవుడ్ లో మల్టీ స్టారర్ సినిమాలకు వెంకటేష్ పెట్టింది పేరు.. ఎన్నో మల్టీ స్టారర్ సినిమాల్లో నటించాడు.. ప్రస్తుతం వరుస హిట్స్‌తో దూసుకుపోతున్నారు.. ఎఫ్ 2, ఎఫ్ 3, సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్నారు. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకున్నారు. ఇదిలా ఉంటే తాజాగా వెంకటేష్ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. వెంకటేష్ ఓ ఎమోషనల్ పోస్ట్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. తన పెంపుడు కుక్క చనిపోవడంతో ఆయన బాధపడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ ను షేర్ చేశారు. పెంపుడు శునకం గూగుల్ చనిపోవడం ఎంతో బాధాకరం అని వెంకటేష్ రాసుకొచ్చారు. సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ చేస్తూ తన పెంపుడు కుక్కతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ‘నా నమ్మకమైన, ప్రియమైన గూగుల్. గత 12 ఏళ్లుగా మా జీవితాల్లో నువ్వు భాగమయ్యావు. మాకు ఎంతో ప్రేమని నువ్వు పంచావు. ఎన్నో అందమైన జ్ఞాపకాలు మాకు ఇచ్చావు. నువ్వే మా సన్‌షైన్. ఇక నీకు వీడ్కోలు. నువ్వు లేని లోటు మాటల్లో చెప్పలేనిది. నేను నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను డియర్ ఫ్రెండ్ అంటూ వెంకటేష్ రాసుకొచ్చింది. ఇక వెంకటేష్ సినిమాల విషయానికొస్తే .. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న వెంకటేష్ ఇప్పుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న సినిమా శంకర వరప్రసాద్ గారు సినిమాలో వెంకటేష్ గెస్ట్ రోల్ లో నటిస్తున్నారు. అలాగే బాలకృష్ణతో కలిసి ఓ మల్టీస్టారర్ సినిమా చేస్తున్నారు వెంకటేష్. వెంకటేష్ షేర్ చేసిన ఎమోషనల్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.





## మొబైల్ ఫోన్ ఎక్కువగా వాడుతున్నారా..

ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ లేకుండా బతకడం చాలా కష్టం. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ఫోన్ మన చేతిలోనే ఉంటుంది. కానీ ఇలా ఫోన్ ను ఎక్కువగా వాడటం మన శరీరానికి, మనసుకు చాలా హానికరం. గంటల కొద్దీ వీడియోలు, సోషల్ మీడియా చూడటం వల్ల మెదడు పనితీరు దెబ్బతింటుంది.

కొత్త పరిశోధన ఏం చెబుతోంది..?

2023లో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ అండ్ పబ్లిక్ హెల్త్ లో ఒక పరిశోధన వచ్చింది. ఈ అధ్యయనంలో 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న 655 మందిని పరిశీలించారు. ఫోన్ ఎక్కువగా వాడేవారు డిప్రెషన్, ఆందోళన, నిద్రలేమి సమస్యలతో ఎక్కువగా బాధపడుతున్నారని తేలింది. ముఖ్యంగా రాత్రిపూట నిద్ర మధ్యలో మెలకువ రావడం ఫోన్ ఎక్కువగా వాడటం వల్లే అని ఈ అధ్యయనం చెప్పింది. మానసిక సమస్యలకు కారణాలు

ఈ పరిశోధన ప్రకారం.. మానసిక సమస్యలకు చాలా కారణాలున్నాయి. వాటిలో ఫోన్ వాడకం ఒక ముఖ్యమైన కారణం.

40 శాతం సమస్యలు సోషల్ మీడియా వాడకం వల్ల వస్తున్నాయి.

12 శాతం సమస్యలు నిద్రలేమి వల్ల వస్తున్నాయి.

13 శాతం సమస్యలు కుటుంబంలో సమస్యల వల్ల వస్తున్నాయి.

10 శాతం సమస్యలు సైబర్ వేధింపుల వల్ల వస్తున్నాయి.


ఫోన్ వాడకం తగ్గించడం ఎలా..?

మీ ఫోన్‌కు వచ్చే అవసరం లేని నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయండి.

రోజులో ఎంతసేపు ఫోన్ వాడాలి అనే సమయ పరిమితి పెట్టుకోండి.

సోషల్ మీడియా కోసం రోజుకు 30 నిమిషాల టైమర్ పెట్టుకుని.. ఆ సమయం అయిపోగానే లాగ్ అవుట్ చేయండి.

సోషల్ మీడియాలో చెడు వార్తలు ఎక్కువగా చూడటం మానేసి.. పుస్తకాలు చదవండి, వాకింగ్ చేయండి లేదా కుటుంబంతో, స్నేహితులతో సమయం గడపండి.



## ఇది సాధారణ పుష్పం కాదు..!

అరటిపండు తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. కానీ మీరు అరటి పువ్వు గురించి చాలా అరుదుగా వింటారు. పుష్కలమైన పోషకాలతో నిండిన అరటి పువ్వు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, పొటాషియం, భాస్వరం, ఇనుముతో సమృద్ధిగా ఉండే అరటి పువ్వు మిమ్మల్ని బలంగా మార్చడమే కాకుండా అనేక తీవ్రమైన వ్యాధుల సంక్రమణ నుండి దూరంగా ఉంచడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. ఆయుర్వేదంలో అరటి పువ్వును ఔషధంగా ఉపయోగిస్తారని నిపుణులు చెబుతున్నారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో దీనిని వివిధ రకాలుగా తింటారు. కాబట్టి అరటి పువ్వు తినడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలను తెలుసుకుందాం.

డయాబెటిస్: టైప్ 2 డయాబెటిస్ రోగులకు అరటి పువ్వు దివ్యౌషధం. ఇది చక్కెర స్థాయిని తగ్గించడం ద్వారా నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్‌తో బాధపడుతున్న వారు అరటి పువ్వును క్రమం తప్పకుండా తినాలని చెబుతున్నారు. ఒత్తిడిని తగ్గించి నిరాశకు దూరంగా ఉండండి: అరటి పువ్వులో మెగ్నీషియం, యాంటీ-ఆక్సిడెంట్లు, యాంటీ-డిప్రెసెంట్ అంశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మానసిక ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఇది ఒత్తిడిని ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా ఉంటుంది. నిరాశ సమస్య నుండి దూరంగా ఉంచుతుంది.

జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: అరటి పువ్వు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. కడుపు సంబంధిత వ్యాధుల నుండి దూరంగా ఉండటంలో కూడా ఇది సహాయపడుతుంది. అటువంటి పరిస్థితిలో మీరు కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు వంటి కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే అరటి పువ్వును క్రమం తప్పకుండా తినండి.

రక్తహీనత: ఇనుము అధికంగా ఉండే అరటి పువ్వు రక్త లోపాన్ని తగ్గించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఇది రక్తహీనత ఇన్ఫెక్షన్ నుండి దూరంగా ఉండటంలో కూడా సహాయపడుతుంది. మీరు రక్తహీనతతో బాధపడుతుంటే, అరటి పువ్వును క్రమం తప్పకుండా తినండి.

## ఫిట్‌నెస్ పరీక్షలో ఫెయిల్.. కట్‌చేస్తే..

దులీప్ ట్రోఫీ (%ణబ్రీవవజూ ుతీశీజూష్ట్రవ%) సెమీ-ఫైనల్ రౌండ్ సెప్టెంబర్ 4 నుంచి ప్రారంభమవుతుంది. ఈ రౌండ్‌కు నాలుగు జట్లు అర్హత సాధించాయి. మొదటి సెమీ-ఫైనల్‌లో, శార్దూల్ ఠాకూర్ జట్టు రజత్ పాటిదార్ జట్టుతో తలపడనుండగా, రెండవ సెమీ-ఫైనల్‌లో, నార్త్ జోన్ జట్టు సౌత్ జోన్ జట్టుతో తలపడుతుంది. ఇప్పుడు ఈ రౌండ్‌కు సౌత్ జోన్ జట్టును కూడా ప్రకటించారు. కానీ, వైశాఖ్ విజయ్ కుమార్‌ను ఈ జట్టు నుంచి తొలగించారు. నివేదికల ప్రకారం, ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైనందున వైశాఖ్‌ను జట్టు నుంచి తొలగించారు.

ఫిట్‌నెస్ పరీక్షలో వైశాఖ్ ఫెయిల్..

టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన ఒక నివేదిక ప్రకారం, దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌లు ఆడే ముందు అందరు ఆటగాళ్లు ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలి. ఈ ఫిట్‌నెస్ పరీక్షలో యో-యో టెస్ట్, బ్రోంకో టెస్ట్ ఉన్నాయి. ఇవి తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలి. అయితే, వైశాక్ ఏ పరీక్షలో విఫలమయ్యాడో తెలియదు. కానీ జట్టు నుంచి అతనిని తొలగించడం సౌత్ జోన్ జట్టుకు దెబ్బగా మారింది. వైశాక్ దేశవాళీ క్రికెట్‌లో బాగా రాణిస్తున్నాడు. ఇప్పటివరకు 26 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 103 వికెట్లు పడగొట్టాడు.

కెప్టెన్‌గా అజారుద్దీన్..

సౌత్ జోన్ జట్టుకు కేరళకు చెందిన మహ్మద్ అజారుద్దీన్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గతంలో ఈ బాధ్యత తిలక్ వర్మకు ఇచ్చింది. కానీ, తిలక్ ఆసియా కప్ జట్టులో ఉన్నందున, ఇప్పుడు ఈ బాధ్యత అజారుద్దీన్‌కు ఇచ్చారు. నారాయణ్ జగదీశన్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించారు. వైశాఖ్ మాత్రమే కాదు, తమిళనాడు స్పిన్నర్ సాయి కిషోర్ కూడా గాయం కారణంగా సెమీఫైనల్స్‌కు దూరమయ్యాడు. తిలక్ వర్మ స్థానంలో షేక్ రషీద్‌కు, సాయి కిషోర్ స్థానంలో అంకిత్ శర్మకు జట్టులో స్థానం కల్పించారు. దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ జట్టు..

మహ్మద్ అజారుద్దీన్ (కెప్టెన్-వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, దేవదత్ పడిక్కల్, మోహిత్ కాలే, సల్మాన్ నిజార్, నారాయణ్ జగదీశన్, టి విజయ్, అంకిత్ శర్మ, తనయ్ త్యాగరాజన్, ఎండీ నిధీష్, రికీ కసూత్, బాసిల్ ఎన్‌పీ, గుర్జాప్నీత్ సింగ్, రికీ కసూత్ సింగ్, గుర్జాప్నీత్.



## ఆసియాకప్‌లో హార్దిక్ చెత్త రికార్డ్.. ఆ 2 తప్పులతో కెరీర్ క్లోజ్..

ఆసియా కప్ 2025 దగ్గర పడింది. అన్ని జట్లు సన్నాహాలలో బిజీగా ఉన్నాయి. భారత జట్టు కూడా మెగా ఈవెంట్ కోసం సిద్ధమైంది. ఆటగాళ్లందరూ సిద్ధంగా ఉన్నారు. కానీ, హార్దిక్ పాండ్యా ఈ టోర్నమెంట్‌లో జాగ్రత్తగా ఉండాలి. హార్దిక్ వేసే ఓ రెండు తప్పటి అడుగులు అతని కెరీర్‌కు మాయని మచ్చగా మారవచ్చు. ఆగస్టు 19న బీసీసీఐ ఆసియా కప్ 2025 కోసం టీమిండియాను ప్రకటించింది. అందులో హార్దిక్ పాండ్యా పేరు కూడా ఉంది. హార్దిక్ ఖచ్చితంగా ప్లేయింగ్-ఎలెవన్‌లో భాగం అవుతాడు. 8 మ్యాచ్‌లు ఆడిన హార్దిక్ పాండ్యా..

హార్దిక్ పాండ్యా ఇప్పటివరకు టీ20 ఆసియా కప్‌లో 8 మ్యాచ్‌లు ఆడాడు. ఈ 8 మ్యాచ్‌ల్లో, హార్దిక్ బ్యాట్‌తో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. హార్దిక్ 6 ఇన్నింగ్స్‌లలో 83 పరుగులు మాత్రమే చేశాడు. అందులో అతని అత్యధిక స్కోరు 33 నాటౌట్. ఇది మాత్రమే కాదు, హార్దిక్ 2 మ్యాచ్‌లలో తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. టీ20 ఆసియా కప్‌లో అత్యధికంగా డకౌట్‌లు చేసిన మొదటి భారతీయ ఆటగాడు హార్దిక్.

2 తప్పులతో భారీ మూల్యం..

ఆసియా కప్ 2025లో హార్దిక్ పాండ్యా రెండుసార్లు కూడా ఖాతా తెరవకుండానే ఔటైతే, అతను ఈ జాబితాలో నంబర్ 1 స్థానానికి చేరుకుంటాడు. ఇప్పటివరకు, బంగ్లాదేశ్‌కు చెందిన మష్రఫే మోర్తాజా ఆసియా కప్‌లో అత్యధికంగా డకౌట్ అయ్యాడు. అతను 5 మ్యాచ్‌ల్లో 3 సార్లు ఖాతా తెరవకుండానే ఔటయ్యాడు. కేవలం ఒక సీజన్‌లో అతని బ్యాట్ నుంచి ఇంత పేలవమైన ప్రదర్శన కనిపించింది. ఇప్పుడు ఈ సీజన్‌లో హార్దిక్ ఎలా బ్యాటింగ్ చేస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. రింకు %-% శాంసన్ బీభత్సం..

టీమిండియా స్టార్లు విధ్వంసకర ఫామ్‌లో ఉన్నారు. రింకు సింగ్, సంజు శాంసన్ బ్యాట్‌తో విధ్వంసం సృష్టించారు. ఒకవైపు, కేరళ క్రికెట్ లీగ్‌లో శాంసన్ సంచలనం సృష్టిస్తూ కనిపించగా, రింకు సింగ్ కూడా %ఖూ ు%20 లీగ్‌కు ముందు లయను అందుకున్నాడు. శాంసన్ ఒకదాని తర్వాత ఒకటి విధ్వంసకర ఇన్నింగ్స్‌లు ఆడాడు. 2025 ఆసియా కప్‌లో సెప్టెంబర్ 10 నుంచి %ఖూాజు%తో టీమిండియా తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..